TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 165 | గురువారం 29 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి

# సమస్య రావద్దు..

- అధికారులకు సీఎం కీలక ఆదేశాలు
- స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..
- ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం
- ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు
- ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..
- నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





నీటి నాణ్యతపై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై సీఎం ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు.

ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.



మోదీ సీటులో ఎస్పీ పాగా..

## వారణాసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్పీ విజయం

ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి షాక్ తగిలింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గం సీటులో ఎస్పీ విజయం సాధించింది. అంతేకాకుండా ఆగ్రాలోని గెలుపొందింది. 5 గ్రాడ్యుయేట్, 6 టీచర్ నియోజకవర్గాలకు ఈనెల 23న పోలింగ్ నిర్వహించగా.. ఓట్ల లెక్కింపు బుధవారం ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ 4 సీట్లను నిలబెట్టుకుంది. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) రెండు చోట్ల విజయం సాధించింది.

2



డిజిటల్ జనాభా లెక్కల్లో ఓబీసీ

## కులాల నమోదు.. సుప్రీంకోర్టు కీలక సూచనలు

ప్రజల జీవితాల్లో మార్పు

## తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యం: భట్టి విక్రమార్క



2

ఏఐతో ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యమని పేర్కొన్నారు. 'ఏఐ సాక్షమ్' ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క ఈరోజు (బుధవారం) పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యాలయాల్లో ఆదా అయ్యే సమయాన్ని ప్రజలకు కేటాయించాలని సూచించారు.



2

## రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు.. ట్రంప్ వ్యాఖ్యలు

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈరోజు (బుధవారం) ప్రకటించారు.

ఓట్ల తొలగింపు.. కేంద్రంపై

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపణలు

ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓట్లను తొలగిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. ాx=పై రెండు సంవత్సరాల నుంచి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల తొలగింపు నిజమేనని తేటతెల్లం అయ్యిందన్నారు. తొలగించిన ఓట్లను పునఃపరిశీలించి.. వారికి ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని తెలిపారు.



2

మూసీ ప్రజాభిప్రాయ

## సేకరణకు అడ్డంకులా?.. బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్‌పై హరీశ్ ఫైర్

మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయటాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తూ ఎమర్జెన్సీ తరహా పాలన సాగించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కరవు రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు తెలంగాణ సమాజం బుద్ధి చెప్పడం ఖాయమని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.'మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నాను.



2

# మోదీ సీటులో ఎస్పీ పాగా.. వారణాసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్పీ విజయం

ఇంటర్నెట్ డెస్క్:

ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి షాక్ తగిలింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గం సీటులో ఎస్పీ విజయం సాధించింది. అంతేకాకుండా ఆగ్రాలోని గెలుపొందింది. 5 గ్రాడ్యుయేట్, 6 టీచర్ నియోజకవర్గాలకు ఈనెల 23న పోలింగ్ నిర్వహించగా.. ఓట్ల లెక్కింపు బుధవారం ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ 4 సీట్లను నిలబెట్టుకుంది. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) రెండు చోట్ల విజయం సాధించింది. బీజేపీ నిలబెట్టుకున్న స్థానాల్లో మీరట్, బరేలీ–మొరాదాబాద్ టీచర్ల సీటు, లక్నో టీచర్స్ సీటు ఉన్నాయి. వారణాసి, ఆగ్రా టీచర్ల నియోజకవర్గాల్లో ఎస్పీ గెలుపొందింది. మొత్తం 11 ఎమ్మెల్సీ సీట్లకు బుధవారం లెక్కింపు ప్రారంభించారు. మీరట్–సహరన్‌పూర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో బీజేపీ సిటింగ్ ఎమ్మెల్సీ దినేష్ గోయల్ గెలుపొందారు. ఎస్పీ అభ్యర్థి ప్రమోద్ సింగ్ భాటీపై 12,855 ఓట్లతో గోయల్ గెలుపొందారు. మీరట్ టీచర్ల నియోజకవర్గంలో ఎస్పీ అభ్యర్థి నితిన్ తోమర్‌పై బీజేపీ అభ్యర్థి శ్రీచంద్ శర్మ 13,241 ఓట్లతో విజయం సాధించారు.అలాగే బరేలీ–మొరాదాబాద్ టీచర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి హరి సింగ్ ధిల్లాన్.. ఎస్పీ అభ్యర్థి హాజీ మొహమ్మద్ దానిష్ అక్తర్‌ను ఓడించారు. లక్నో టీచర్ నియోజకవర్గంలో సిటింగ్ బీజేపీ అభ్యర్థి ఉమేష్ ద్వివేదీ.. ఎస్పీ అభ్యర్థి సుశీల్ కుమార్‌పై గెలుపొందారు. కాగా.. వారణాసి టీచర్ నియోజకవర్గంలో ఎస్పీ సిటింగ్ అభ్యర్థి లాల్ బిహారీ యాదవ్.. బీజేపీ అభ్యర్థి ప్రమోద్ మిశ్రాను 4900 ఓట్ల తేడాతో ఓడించారు. ఆగ్రా టీచర్ నియోజకవర్గంలో ఎస్పీ అభ్యర్థి ఆకాష్ అగర్వాల్.. బీజేపీ అభ్యర్థి హరికిశోర్ తివారీపై విజయం సాధించారు. కాగా.. 5 గ్రాడ్యుయేట్, 6 టీచర్ నియోజకవర్గాలకు ఈనెల 23న పోలింగ్ నిర్వహించారు. 11 సీట్లలో 6 సీట్ల ఫలితాలు తేలగా.. మిగతా చోట్ల కౌంటింగ్ కొనసాగుతోంది.

# డిజిటల్ జనాభా లెక్కల్లో ఓబీసీ కులాల నమోదు.. సుప్రీంకోర్టు కీలక సూచనలు

ఢిల్లీ,

2027లో నిర్వహించనున్న డిజిటల్ జనాభా లెక్కల ఫారమ్‌లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) కులాల నమోదు కోసం ప్రత్యేకంగా 'డ్రాప్–డౌన్ మెనూ'ను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈ రోజు కీలక సూచనలు చేసింది. డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు సేకరించే సమయంలో ఓబీసీ కులాల పేర్లు స్పష్టంగా నమోదయ్యేలా డిజిటల్ ఫారమ్‌లో ఒక ప్రత్యేక 'డ్రాప్–డౌన్ మెనూ'ను చేర్చాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. జనాభా లెక్కల విధాన రూపకల్పన, డిజిటల్ ఫార్మాట్‌ను నిర్ణయించడం అనేది పూర్తిగా సంబంధిత జనాభా లెక్కల అధికారుల పరిధిలోని అంశమని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ అంశంపై నేరుగా సెన్సస్ అధికారులకే వినతిపత్రం సమర్పించాలని పిటిషనర్‌కు కోర్టు సూచించింది. డిజిటల్ జనాభా లెక్కల్లో ఓబీసీల వివరాల నమోదుకు సాంకేతికంగా ఎలాంటి విధానం ఉండాలనేది న్యాయస్థానాల పరిధి కాదని, సంబంధిత అధికారులే దీనిపై నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

# ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యం: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఏఐతో ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యమని పేర్కొన్నారు. 'ఏఐ సాక్షమ్' ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క ఈరోజు (బుధవారం) పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యాలయాల్లో ఆదా అయ్యే సమయాన్ని ప్రజలకు కేటాయించాలని సూచించారు.

### కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలి..

రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యం పెంపొందించేందుకే 'ఏఐ సాక్షమ్'ను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాధనం వినియోగం, ప్రాజెక్టుల వ్యయాల విశ్లేషణకు ఏఐ ఉపయోగపడుతుందని వివరించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయో, లేదో గుర్తించవచ్చని చెప్పుకొచ్చారు. విద్యుత్ డిమాండ్ అంచనా, పరికరాల లోపాల గుర్తింపులో ఏఐ కీలకంగా ఉపయోగపడుతుందని వెల్లడించారు.

### ఏఐతో సమయం ఆదా..

ప్రభుత్వ ఉత్తర్వులు, నివేదికల తయారీలో ఏఐతో సమయం ఆదా అవుతుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఏఐ ఇచ్చే సమాచారాన్ని అధికారులు తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. ఏఐ వినియోగంలో తప్పులకు బాధ్యత వహించే వ్యక్తి ఎవరో స్పష్టత ఉండాలని అన్నారు. చిన్నస్థాయి ప్రయోగాల తర్వాతే ఏఐ వ్యవస్థల విస్తరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలే ఏఐ విజయానికి కొలమానమని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఓట్ల తొలగింపు.. కేంద్రంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపణలు

హైదరాబాద్,

ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓట్లను తొలగిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. ూ×=పై రెండు సంవత్సరాల నుంచి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల తొలగింపు నిజమేనని తేటతెల్లం అయ్యిందన్నారు. తొలగించిన ఓట్లను పునఃపరిశీలించి.. వారికి ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం నిద్రపోతున్నట్లు నటిస్తోందని వ్యాఖ్యానించారు. దేశ వ్యాప్తంగా నవంబర్ 1న ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు చెప్పారు.రైళ్లలో ప్రయాణం చేయడానికి అనుమతి అడుగుతుంటే కేంద్రం నుంచి అనుమతి రాలేదని మంత్రి తెలిపారు. గత పది రోజుల నుంచి ఇండియా కూటమిని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. రైల్వే అంటే కేంద్ర ప్రభుత్వం, బీజేపీ సొత్తు కాదన్నారు. రైళ్లు, బోగీలు ఇవ్వనందుకు పీసీసీ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ఒక్కొక్కటి బయట పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

**అధికారులకు సీఎం కీలక ఆదేశాలు**

**స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..**

**ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం**

**ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు**

**ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..**

**నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,

నీటి నాణ్యతపై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశిం చారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై సీఎం ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్



వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.

### స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..

ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలని సూచించారు. సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించాలని నిర్దేశించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్ ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వందశాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందేనని.. దీన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు.

### ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలని.. దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని.. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను విధించాలని మార్గనిర్దేశం చేశారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రైవేట్ ఎస్‌టీపీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

### నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..

డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్‌ను అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ వరకు ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని హుకుం జారీ చేశారు. మంచి నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు అడ్డంకులా?.. బీఆర్‌ఎస్ నేతల హౌస్ అరెస్ట్‌పై హరీశ్ ఫైర్

హైదరాబాద్,

మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్‌ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయటాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తూ ఎమర్జెన్సీ తరహా పాలన సాగించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కరవు రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు తెలంగాణ సమాజం బుద్ధి చెప్పడం ఖాయమని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.'మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్‌ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నాను. ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తూ ఎమర్జెన్సీ తరహా పాలన సాగించడం సిగ్గుచేటు. మీ నిర్లక్ష్యం వల్ల కరవు బారిన పడిన రైతులను, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడం మానేసి.. మూసీ ప్రక్షాళన పేరుతో రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామంటారా? కమిషన్లు దండుకోవడంపై ఉన్న శ్రద్ధ.. కరువు బాధిత రైతులను ఆదుకోవడంలో లేకపోవడం శోచనీయం. ఒక వైపు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, మరోవైపు పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు ఎంతకాలం నొక్కుతారు? ఎన్ని రోజులు అణచివేస్తారు? తెలంగాణ సమాజం మీకు తప్పక బుద్ధి చెబుతుంది. మూసీ ప్రక్షాళన పేరుతో జరుగుతున్న లూటీఫికేషన్ ప్రయత్నాలను తిప్పికొడుతుంది! అరెస్ట్ చేసిన బీఆర్‌ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని మా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు.

# రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు.. ట్రంప్ వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈరోజు (బుధవారం) ప్రకటించారు. ఈ చర్చల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య 5 సంవత్సరాలుగా సాగుతున్న యుద్ధానికి ఎండ్ కార్డ్ వేయడానికి ట్రంప్ ప్రభుత్వం నిరంతరంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ చర్చల ద్వారా పురోగతి సాధిస్తామని అమెరికా అధ్యక్షుడు ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా నవంబర్‌లో ఉక్రెయిన్, రష్యా, అమెరికాల మధ్య త్రైపాక్షిక శాంతి చర్చలు ప్రారంభమవుతాయని జెలెన్‌స్కీ గత ఆదివారం వెల్లడించారు. యుద్ధాన్ని ముగించి శాంతిని నెలకొల్పడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2022లో మొదలైన రష్యా–ఉక్రెయిన్ వార్ వేలాదిమందిని బలి తీసుకుంది. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన ట్రంప్ 24 గంటల్లో ఈ యుద్ధాన్ని ముగిస్తానని హామీ ఇచ్చారు. అయితే ఈ మాట ఇచ్చి సంవత్సర కాలం గడిచినా యుద్ధం ఆగలేదు. మరోవైపు అతి త్వరలో జరిగే శాంతి చర్చలు ఫలిస్తాయని అమెరికా అధ్యక్షుడు నొక్కిచెబుతున్నారు.




# ప్రపంచబ్యాంక్, ఏడీబీ మెచ్చిన అమరావతి పురోగతి

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో మరో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకోబోతోంది. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనుల వేగం, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ , ఆధునిక మౌలిక వసతుల కల్పనపై ప్రపంచబ్యాంక్ , ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంతృప్తి వ్యక్తం చేశాయి. ప్రణాళికాబద్ధమైన నగరాల నిర్మాణంలో అమరావతి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకోనుందని ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రతినిధులు ప్రశంసించారు. రాజధాని నిర్మాణం నిధుల కొరత లేకుండా వేగంగా ముందుకు సాగేలా, ఏపీ సీఆర్‌డీఏ కోరిన మరో రూ. 15,000 కోట్ల అదనపు రుణ ప్రతిపాదనలకు ఈ బ్యాంకులు పచ్చజెండా ఊపాయి.ప్రస్తుతం అమరావతిలో రూ. 52,000 కోట్ల అంచనా వ్యయంతో 102 రకాల కీలక పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే కేటాయించిన నిధులకు అదనంగా మరో రూ. 15,000 కోట్లు అందనుండటంతో హైకోర్టు, అసెంబ్లీ భవనాలు, సచివాలయ ప్రాజెక్టులు, ఐకానిక్ నిర్మాణాలు , ఉద్యోగుల గృహసముదాయాల నిర్మాణాల్లో మరింత పురోగతి రానుంది. ప్రపంచ బ్యాంక్ బృందం ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను, నిర్దేశిత గడువు ప్రకారం సాగుతున్న తీరును సమీక్షించిన అనంతరం ఈ అదనపు నిధుల మంజూరుకు సుముఖత వ్యక్తం చేయడం పనుల పారదర్శకతకు నిదర్శనంగా నిలిచింది.కేవలం భవనాల నిర్మాణమే కాకుండా, రాబోయే తరాలకు అనుగుణంగా గ్రీన్ అండ్ క్లైమేట్–రెసిలెంట్ నగరంగా అమరావతిని రూపుదిద్దుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఉపయోగిస్తూ, డ్రైనేజీ వ్యవస్థ, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మరియు స్మార్ట్ లాజిస్టిక్స్ కారిడార్లను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నారు. నూతనంగా సమకూరే నిధుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను నియమించేందుకు సీఆర్‌డీఏ సన్నాహాలు చేస్తోందిఈ భారీ అంతర్జాతీయ నిధుల ప్రవాహంతో అమరావతికి మౌలిక సదుపాయాలే కాకుండా, అంతర్జాతీయ పెట్టుబడులు, పారిశ్రామిక పురోగతి , ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో నిర్మాణం జరుపుకుంటున్న అమరావతి, ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ ఫీల్డ్ ప్లాన్డ్ సిటీల్లో ఒకటిగా నిలిచే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# ఆక్వా రైతులకు షాక్..

కర్నూలు,

ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులకు రొయ్యల మేత కంపెనీలు కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు సరిగ్గా లేక, పెట్టుబడులు రాక ఇబ్బంది పడుతున్న ఆక్వా రంగానికి ఈ మేత ధరల పెంపు ఒక పెద్ద శాపంగా మారింది. నిన్నటి నుంచే అమల్లోకి వచ్చిన ఈ కొత్త ధరల నిర్ణయం పట్ల జిల్లాలోని ఆక్వా రైతులు తీవ్ర ఆందోళన మరియు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ తాజా ధరల పెంపు ప్రకారం, వనామీ రొయ్యల మేత కిలోపై ఏకంగా 9.35 రూపాయలు పెంచారు. దీంతో వనామీ మేత టన్ను ధర ఇప్పుడు ఏకంగా 1.20 లక్షల రూపాయలకు చేరుకుంది. అలాగే టైగర్ రొయ్యల మేత కిలోపై 12.87 రూపాయలు పెంచడంతో, దీని టన్ను ధర ఏకంగా 1.38 లక్షల రూపాయల రికార్డు స్థాయికి చేరింది. ఇలా అడ్డూఅదుపూ లేకుండా మేత ధరలు పెరగడం వల్ల ఎకరానికి అయ్యే పెట్టుబడి ఖర్చు ఊహించని విధంగా పెరిగిపోతుందని రైతులు వాపోతున్నారు.జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు వనామీ, టైగర్ రొయ్యల సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఒకవైపు విద్యుత్ ఛార్జీలు, మందుల ఖర్చులు భారంగా మారిన తరుణంలో, ఇప్పుడు మేత ధరలు కూడా ఈ స్థాయిలో పెరగడంతో తాము కోలుకోలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ మేత ధరల పెంపును నియంత్రించాలని, ఆక్వా రంగాన్ని మరియు రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులు డిమాండ్ చేస్తున్నారు.




తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు, మా అన్న, పెద్దలు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ????????

మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజా సేవలో చిరకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

వేముల వీరేశ
ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు




కాంగ్రెస్ గళం ఢిల్లీలో ప్రతిధ్వనించాలి ప్రజాస్వామ్య పరిరక్షణే మన సంకల్పం అనే నినాదంతో
నవంబర్ 1న రాంలీలా మైదానం, న్యూఢిల్లీ లో జరగనున్న భారీ బహిరంగ సభ
ఛలో ఢిల్లీ
కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని
ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పిలుపునిచ్చారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ

### సంజీవని ఆసుపత్రిలో అంజయ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా

**దేవరకొండ, అక్టోబర్ 28:**

చందంపేట మండలం రేకులగడ్డ గ్రామానికి చెందిన కద్తాల అంజయ్య ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడగా, దేవరకొండలోని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



ఆసుపత్రికి వెళ్లి అంజయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అంజయ్యకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అవసరమైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. గాయపడిన వ్యక్తి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక జలందర్ గౌడ్, సన్నాయిల ఉమామహేశ్వర్, కేతావత్ భధ్య నాయక్, చిలకల అంజయ్య, కేతావత్ రమేష్ నాయక్, బక్కతట్ల వెంకటయ్య, కేతావత్ లాల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ రూపురేఖలు మారనున్నాయా?

**కొత్త బస్టాండ్‌కు రంగం సిద్ధం.. గౌడ భవనానికి నిధుల మంజూరుపై ఆశలు!**

**దీపావళి తర్వాత నెల రోజుల్లో బస్టాండ్ నిర్మాణానికి మంజూరు పత్రాలు వచ్చే అవకాశం!**

**గౌడ సామాజిక వర్గ చిరకాల ఆకాంక్షకు త్వరలో కార్యరూపం?**

**రెండు కీలక అభివృద్ధి పనులపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ!**

మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. పట్టణంలోని దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్టీసీ బస్టాండ్ స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన బస్టాండ్ నిర్మాణం, మరోవైపు గౌడ సామాజిక వర్గ ఆత్మగౌరవానికి ప్రతీకగా గౌడ భవన నిర్మాణం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఐదు దశాబ్దాల బస్టాండ్‌కు కొత్త రూపు!

మిర్యాలగూడ పట్టణంలో సుమారు ఐదు దశాబ్దాలుగా ప్రజలకు రవాణా సేవలు అందిస్తున్న ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మారనున్నాయి. 1970--71 ప్రాంతంలో ఏర్పాటైనట్లు చెబుతున్న ఈ బస్టాండ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే దీని నిర్మాణం, ప్రారంభోత్సవానికి సంబంధించిన ఖచ్చితమైన చారిత్రక వివరాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. పట్టణ జనాభా పెరుగుదల, ప్రయాణికుల రద్దీ, మారుతున్న రవాణా అవసరాల నేపథ్యంలో ఆధునిక బస్టాండ్ నిర్మాణం అవసరమనే అభిప్రాయం చాలాకాలంగా వ్యక్తమవుతోంది.




ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో నూతన బస్టాండ్ నిర్మాణ ప్రతిపాదనలు ముందుకు సాగుతున్నట్లు సమాచారం. దీపావళి పండుగ అనంతరం నెల రోజుల వ్యవధిలో నూతన బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన మంజూరు పత్రాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే మిర్యాలగూడ పట్టణ రవాణా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

గౌడ సామాజిక వర్గానికి మరో శుభవార్త!

మిర్యాలగూడ నియోజకవర్గ గౌడ సామాజిక వర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన గౌడ భవన నిర్మాణానికి కూడా త్వరలో మార్గం సుగమమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గౌడ సామాజిక వర్గ ఐక్యతకు, ఆత్మగౌరవానికి, సామాజిక అభివృద్ధికి ప్రతీకగా నిలిచేలా గౌడ భవనాన్ని నిర్మించాలనే ఆకాంక్ష చాలాకాలంగా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవతో భవన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుపై రాబోయే కొద్ది రోజుల్లో సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. గౌడ భవనం నిర్మాణం కార్యరూపం దాల్చితే సామాజిక సమావేశాలు, విద్యా సంబంధిత కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలకు ఒక వేదికగా ఉపయోగపడే అవకాశం ఉంది. మంత్రి పొన్నం చొరవతో రెండు కీలక ప్రతిపాదనలు!

ఒకవైపు ప్రజా రవాణా అవసరాలకు అనుగుణంగా ఆధునిక బస్టాండ్ నిర్మాణం, మరోవైపు గౌడ సామాజిక వర్గ ఆకాంక్షలకు అనుగుణంగా గౌడ భవన నిర్మాణం వంటి రెండు కీలక ప్రతిపాదనలు ముందుకు రావడం మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ రెండు నిర్మాణాలకు సంబంధించి మంజూరయ్యే నిధులు, నిర్మాణ స్థలాలు, పనుల ప్రారంభ తేదీలు, పూర్తిచేసే గడువు వంటి అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. దశాబ్దాల చరిత్ర కలిగిన బస్టాండ్‌కు ఆధునిక రూపు.. గౌడ సామాజిక వర్గ ఆత్మగౌరవానికి సొంత భవనం.. ఈ రెండు ఆకాంక్షలు కార్యరూపం దాల్చే రోజు కోసం మిర్యాలగూడ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారిని కలిసి విజ్ఞప్తి చేయడంతో మంత్రి సానుకూలంగా స్పందించినారని తెలిసింది

గుడిపాటి సైదులు బాబు

## ముఖ్య నాయకులకు, సర్పంచులకు మరియు ప్రజాప్రతినిధులకు ముఖ్య సమాచారం

గౌరవ ముఖ్య నాయకులకు సర్పంచులకు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులందరికీ పేరుపేరునా శుభసాయంత్రం ??లిరేపు మధ్యాహ్నం 3:00 గంటలకులి పాలకుర్తి శాసనసభ్యురాలు గౌరవ శ్రీమతి లిమామిడాల యశస్విని రెడ్డి గారిలి ఆధ్వర్యంలో పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో కొడకండ్ల మండలానికి సంబంధించిన అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నందున, మండలంలోని ముఖ్య నాయకులు, సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరుతున్నాను. అలాగే, మీ మీ గ్రామాల్లో చేపట్టాల్సిన మరియు ఇప్పటికే కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేసుకొని సమావేశానికి తీసుకురావాలని మనవి. కావున ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి సమయానికి హాజరై, మన గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, అవసరాలు మరియు ప్రతిపాదనలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అభివృద్ధి పనుల సాధనకు సహకరించాలని కోరుతున్నాను.

ఇట్లు,
లిమీ సురేష్ నాయక్‌లి
కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



## పొంగులేటి మంత్రులలో ప్రథముడు:పిడమర్తి

మంత్రులలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రథములు అని పేద ప్రజల కోసం నిరంతరం




పనిచేస్తున్న ప్రజానాయకుడు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ రామన్ గౌడ్ ఆధ్వర్యంలో మేలుకోటి పార్కు దగ్గర నిర్వహించిన జన్మదిన ఉత్సవాలలో డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు,భూభారతి రైతు నేస్తం వంటి నూతన పథకాలు ప్రారంభించి నూతన తెలంగాణను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు లాంగ్ లీవ్ పొంగులేటి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బోరెల్లి సురేష్, నక్క మహేష్, ఎండి రహీం, చైతన్య, జోగు గణేష్ దేవరకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు మంగళ పెళ్లి మహేందర్ గారు అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట రిటైర్డ్ సిఐ రామస్వామి, ప్రతాప్, మేకల యాదయ్య, కొత్త యాకయ్య, ఉప్పలయ్య, ఎర్ర ఎల్లయ్య, స్వామి, యాకయ్య,సుధాకర్, అనిల్, వీరస్వామి మరియు వీ = ఉప్పలయ్య తదితరులు నివాళులర్పించడం జరిగింది.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎంర్

సచివాలయంలో మర్యాదపూర్వక భేటీ.. దేవరకద్ర ప్రజా సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలో ూ2, ూ3 కేటగిరీలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా, సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జీఎంర్ విజ్ఞప్తిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యం.. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రయోజనాలు అందించడమే ధ్యేయం! ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంర్





RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కీలకాంశం శాంతిభద్రతలే!



అధికారం కోల్పోయి 15 ఏళ్ళైనా ఇప్పటికీ అకాలీదళ్ కీలక నేతలు మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులతో ఏర్పర్చుకున్న సంబంధాల నుండి ప్రజల దృష్టి మళ్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. 2029 చివరినాటికి పంజాబ్‌ను మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా మారుస్తాన ని ప్రతిజ్ఞ చేసిన అమిత్ షా అకాలీదళ్ నేతలతో సయోధ్య ద్వారా ప్రజలకు ఎటువంటి సందేశం ఇస్తారో ఆసక్తిగా మారుతుంది. కేవలం విధానపరమైన చర్యలు, అక్రమ మాదక ద్రవ్యాల నిల్వల స్వాధీనాలు మాత్రమే ప్రజా భద్రత సమస్యను పరిష్కరించలేవు. అదే విధంగా, కేంద్ర హోం మంత్రి ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్న సరిహద్దు భద్రత, కేంద్ర నిఘా, అంతర్రాష్ట్ర అక్రమ రవాణాను వేరొకరి సమస్యగా పరిగణించలేం. పంజాబ్‌కు ఉమ్మడి కార్యాచరణ, ధ్రువీకరించదగిన ఫలితాలు కావాలి. అంతేగానీ ఒకరి నిర్దోషిత్వాన్ని మరొకరు నిరూపించుకునే వాదనలు కాదు. అయినప్పటికీ, అక్టోబర్ 22న ఢిల్లీలో అమిత్ షా పర్యటనల వెనుక ఉన్న పెద్ద రాజకీయ ప్రాముఖ్యత వెలుగులోకి వచ్చింది. మరి కొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్ లలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్నది. ఉత్తర ప్రదేశ్ పరిణామాలు ఒక విధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోపాటు బిజెపి రాజకీయ భవిష్యత్‌కు కీలక అంశం కానుండగా, ఇప్పటివరకు పంజాబ్ రాజకీయాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించలేక పోతున్న బిజెపికి ఓ విధంగా ఈ ఎన్నికలు ఓ సవాల్‌గా పరిణమించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ భవిష్యత్‌కు పంజాబ్ కీలకంగా మారడంతో, ఇక్కడ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ఆయన రాజకీయ మనుగడకే అనివార్యంగా మారనుంది. ఈ నేపథ్యంలో 2027 అసెంబ్లీ ఎన్నికలలో ఆప్, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థులుగా కనిపిస్తుండగా, తిరిగి పొత్తు ఏర్పరచుకోవడం ద్వారా తమ రాజకీయ పట్టు పెంచుకోవాలని అకాలీదళ్, బిజెపి భావిస్తున్నాయి. అయితే, బిజెపి దాదాపు సగం సీట్లు కోరుతూ ఉండడంతో కొంతమేరకు ప్రతిష్టంభన ఏర్పడింది. కాగా, ఈ ఎన్నికలలో రాజకీయ అంశాలకన్నా శాంతిభద్రతలు ఒక కీలక అంశంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. గ్యాంగ్‌స్టరిజం ఇకపై సాధారణ నేరంగా కాకుండా నేడా రాష్ట్రంలో దోపిడీలు, లక్షిత హత్యలు, వ్యవస్థీకృత నేర ముఠాలు భయాన్ని వ్యాపింపజేస్తున్నాయి. పది నెలల తర్వాత, పంజాబ్ రాజకీయ చర్చలో మాదకద్రవ్యాలు, శాంతిభద్రతలు కేంద్రబిందువుగా మారాయి. ఈ రెండు సమస్యలు ఒకదానికొకటి ఆజ్యం పోస్తున్నాయి. మాదకద్రవ్యాల డబ్బు నేర ముఠాలను నిలబెడుతుంది. గ్యాంగ్‌స్టర్లు బెదిరింపులు, ఆయుధాలు, రక్షణను అందిస్తారు. వ్యాపారవేత్తలకు దోపిడీ ఫోన్ కాల్స్, బహిరంగ ప్రదేశాలలో కాల్పులు, పోలీసు సిబ్బందిపై దాడులు ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల హత్యలు మరో ఆందోళనకరమైన విషయాన్ని లేవనెత్తుతున్నాయి. పెరుగుతున్న అసహనంతో నైతికతను రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతి కేసులోనూ బాధ్యతను నిర్ధారించే దర్యాప్తు జరగాలి, కానీ ఏ వ్యక్తికీ లేదా సమూహానికీ తమ నమ్మకాలను హింసద్వారా రుద్దే హక్కు లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా రెండు సార్లు ఎన్నికల సన్నాహాలకు పంజాబ్‌లో చేసిన పర్యటనలలో ఈ అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఆయన కేవలం రావణుడిని దహనం చేయడానికి పంజాబ్‌కు రాలేదు. పర్విందర్ సింగ్ ఝోటా, బిక్రమ్‌జిత్ సింగ్, గుల్జార్ సింగ్‌ల కుటుంబాలను పరామర్శించడం ద్వారా మాదకద్రవ్యాల సంక్షోభానికి మానవత్వాన్ని జోడించారు. ఝోటా హత్య ఒక ఇబ్బందికరమైన ప్రశ్నను లేవనెత్తింది. పంజాబ్‌లో ఆ పని చేయడానికి పోలీసులు, నిఘా సంస్థలు, మాదకద్రవ్యాల నియంత్రణ అధికారులు ఉండగా, సామాజిక కార్యకర్తలే అనుమానిత మాదకద్రవ్యాల అమ్మకందారులను ఎందుకు ఎదుర్కోవాలి? సిబిఐ ఇప్పుడు ఈ కేసును స్వీకరించి, నిందితులను అదుపులోకి తీసుకుంది. పరస్పర విరుద్ధమైన రాజకీయ ఆరోపణలు కాకుండా, దర్యాప్తు మాత్రమే అసలు ఏం జరిగిందో, అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారో లేదో నిర్ధారించాలి. లుధియానా ఘటనలో ఒక విచిత్రమైన వైరుధ్యం ఉంది. 2016లో, అప్పటి కాంగ్రెస్ నాయకుడైన రవ్‌నీత్ సింగ్ బిట్టు, ఎస్ఎడిడీ– బిజెపి ప్రభుత్వాన్ని ఖండిస్తూ చిత్త రావణ దహనంలో పాల్గొన్నారు. పదేళ్ల తర్వాత, ఈసారి ఆప్‌కు వ్యతిరేకంగా మరో చిత్త రావణం అగ్నిజ్వాలల్లో కాలిపోతుండగా ఆయన అమిత్ షా పక్కన నిలబడ్డారు. పార్టీలు మారతాయి, ప్రభుత్వాలు మారతాయి, చివరికి రాజకీయ విధేయతలు కూడా మారతాయి. కానీ మాదకద్రవ్యాల రావణం మాత్రం అలాగే ఉంటుంది. ఆప్ తన పోలీసు, మాదకద్రవ్యాల నిరోధక రికార్డుకు జవాబు చెప్పాల్సిన పరిస్థితి నేడు ఏర్పడింది. ఎల్‌నినో.. సామాన్యుడిపైనే భారం గతంలో అకాలీదళ్– బిజెపి ప్రభుత్వం అప్రతిష్ఠపాలు అయ్యేందుకు సైతం మాదకద్రవ్యాలు ఓ ప్రధాన కారణం అని మరచిపోలేం. అధికారం కోల్పోయి 15 ఏళ్ళైనా ఇప్పటికీ అకాలీదళ్ కీలక నేతలు మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులతో ఏర్పర్చుకున్న సంబంధాల నుండి ప్రజల దృష్టి మళ్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. 2029 చివరినాటికి పంజాబ్‌ను మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా మారుస్తానని ప్రతిజ్ఞ చేసిన అమిత్ షా అకాలీదళ్ నేతలతో సయోధ్య ద్వారా ప్రజలకు ఎటువంటి సందేశం ఇస్తారో ఆసక్తిగా మారుతుంది. కేవలం విధానపరమైన చర్యలు, అక్రమ మాదకద్రవ్యాల నిల్వల స్వాధీనాలు మాత్రమే ప్రజా భద్రత సమస్యను పరిష్కరించలేవు. అదే విధంగా, కేంద్ర హోం మంత్రి ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్న సరిహద్దు భద్రత, కేంద్ర నిఘా, అంతర్రాష్ట్ర అక్రమ రవాణాను వేరొకరి సమస్యగా పరిగణించలేం. పంజాబ్‌కు ఉమ్మడి కార్యాచరణ, ధ్రువీకరించదగిన ఫలితాలు కావాలి.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

### ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

### రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

### ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# వరికోల్‌లో ఉపాధి హామీ పనులు ప్రారంభం.. గ్రామ అభివృద్ధికి పథకం ఎంతగానో దోహదం



?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?వరికోల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.

?ఈ సందర్భంగా సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతూ కూలీలకు ఉపాధి కల్పించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఉపాధి హామీ పథకం కింద 125 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు. ?పాల్గొన్న ప్రముఖులు

?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మురాల భుజంగరావు, పంచాయతీ కార్యదర్శి ఎల్. సాంబశివరావు, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# వరి విత్తనాలు నష్టపరిచాయంటూ రైతుల నిరసన.. నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్



?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)

?వరి సాగులో ఆశించిన దిగుబడి రాకపోవడంతో ఆందోళనకు గురైన రైతులు పరకాల పట్టణంలోని విక్రమ్ ఫర్టిలైజర్ దుకాణం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. శాయంపేట మండలం జోగంపల్లి, మైలారం, పెద్దకోడెపాక గ్రామాలకు చెందిన రైతులు సిద్ధి 44 రకం వరి విత్తనాలతో సాగు చేసిన పంట ఆశించిన స్థాయిలో ఎదగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

?150 ఎకరాల్లో సాగు.. ఫలితం శూన్యం

?కొద్ది నెలల క్రితం సుమారు 150 ఎకరాల్లో సిద్ధి 44 రకం వరి విత్తనాలను సాగు చేశామని రైతులు తెలిపారు. సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టినా, ఇప్పటివరకు పంటలో ఆశించిన ఎదుగుదల కనిపించలేదని వాపోయారు. దీంతో పెట్టుబడులు వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

?అధికారులతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి

?విత్తనాల నాణ్యతపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, పంట ఎదుగుదల ఆశించిన విధంగా లేకపోవడానికి గల కారణాలను శాస్త్రీయంగా నిర్ధారించాలని కోరారు. విత్తనాల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పంట నష్టాన్ని అంచనా వేసి, అర్హులైన రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. తమ సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, వాస్తవాలను నిర్ధారించి బాధిత రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ పరకాలలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు విధానపరంగా ఉండాలి తప్ప వ్యక్తిగతంగా, ప్రధానమంత్రి పదవి గౌరవాన్ని దిగజార్చేలా ఉండకూడదని హితవు పలికారు. ఖర్గే తన వ్యాఖ్యలపై బాధ్యత వహించాలని, దేశ ప్రధాని గౌరవం అంటే దేశ గౌరవమని, దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే తమ లక్ష్యమని పేర్కొన్నారు.




?పాల్గొన్న ప్రముఖులు

?ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంతి లాల్, పరకాల మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, నాయకులు వినిశెట్టి శారద, పిట్ట కిషోర్, దంచనాదుల సత్యనారాయణ, ముత్యాల దేవేందర్, మెంతుల సురేష్, దామ సతీష్, కక్కు రాజు, సల్పల సురేష్, రంతు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా 'నషా ముక్త్ భారత్ అభియాన్' అవగాహన ర్యాలీ.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు

(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువత, విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణ నుంచి సుబేదారిలోని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వరకు ఈ ర్యాలీ సాగింది. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి స్వయంగా పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధికారులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, తమ శక్తిసామర్థ్యాలను విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాలు, దేశ నిర్మాణం వంటి సానుకూల మార్గాల వైపు మళ్లించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సైనికులా కృషి చేయాలని కోరారు.



ర్యాలీలో పాల్గొన్న రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు "మాదకద్రవ్యాలకు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి", "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి" అంటూ ప్లకార్డులతో హోరెత్తించారు. మాదకద్రవ్యాల అలవాటు వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబాలు, సమాజ భవిష్యత్తును నాశనం చేస్తుందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్ల బారిన పడకుండా తల్లిదండ్రులు,




ఉపాధ్యాయులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ సి.హెచ్. సంధ్యారాణి, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ గొట్టిముక్కల శ్రీలక్ష్మి, పొన్నాల సంయుక్త, రెడ్ క్రాస్ సిబ్బంది, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





**నకిరేకల్ నియోజకవర్గం**

నార్కట్‌పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామానికి చెందిన ఏరుకొండ వినయ్ కుమార్ గారు ఇటీవల మృతి చెందడంతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నకిరేకల్ నియోజకవర్గం:**



నార్కట్ పల్లి మండలం, వరలక్ష్మీ కాటన్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ నందు సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. అనంతరం రైతులు తీసుకువచ్చిన పత్తి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తేమ శాతం పేరుతో కోతలు లేకుండా మద్దతు ధర కల్పించి పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని,

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సీసీఐ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**నకిరేకల్ నియోజకవర్గం**

నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కాశం సత్యనారాయణ గారి తండ్రి కాశం లక్ష్మయ్య గారు అనారోగ్యంతో మరణించగా,
ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**నకిరేకల్**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను నకిరేకల్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న గారి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, మంత్రి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




**నకిరేకల్:**

నకిరేకల్ పట్టణానికి చెందిన కొణతం శౌర్య గౌడ్ గారి కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలకు ప్రజా గాయిని ఉద్దీపణ వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క గారు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఉన్నతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా దీవించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచడానికే 'ఓపెన్ హౌస్': సిఐ బాబులాల్

(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక సెయింట్ థెరిసా పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు




ఆత్మకూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బాబులాల్ ఆధ్వర్యంలో 'ఓపెన్ హౌస్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిర్వహించే విధులతో పాటు, ఆయుధాల వినియోగం, కమ్యూనికేషన్ పరికరాలు, ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ, ఫింగర్ ప్రింట్ విభాగాలు మరియు వివిధ చట్టాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

సమాజ పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, చట్టం మరియు క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని అలవర్చుకోవాలని సిఐ బాబులాల్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, సెయింట్ థెరిసా పాఠశాల, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# లక్షలాది నిరుద్యోగులకు మంత్రి పొంగులేటి జన్మదిన కానుక

## ముస్త్యాలపల్లి, ఒగ్లపూర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రచారం



?(దామెర – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా దామెర మండల పరిధిలోని ముస్త్యాలపల్లి, ఒగ్లపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ తోట శ్రీనివాస్, ఒగ్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిన్నెర రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమన్వయ కమిటీ సభ్యుడు పున్నం సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా పున్నం సంపత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులను, ఉద్యోగులను, రైతులను మాయమాటలతో మోసం చేసిందని మండిపడ్డారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, పిఏసిఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్, తోట అఖిల్, పురాణం వివేక్, నాయకులు ఉప సర్పంచ్ చిలువేరు రాజు, తోట లక్ష్మణ్, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ పరకాల మండల నూతన కమిటీ ఎన్నిక.. అధ్యక్షుడిగా మేకల అశోక్, ప్రధాన కార్యదర్శిగా బరిగెల కృష్ణ



?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?స్వేరోస్ సంస్థను గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయిల వరకు మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో హనుమకొండ జిల్లా పరకాల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు స్వేరోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదారపు నవీన్ ఆధ్వర్యంలో పరకాలలోని గణపతి కళాశాలలో కమిటీ ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ స్టీరింగ్ కమిటీ ఇన్‌చార్జి ఎల్తూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా పరకాల మండల నూతన కమిటీని ప్రకటించి, సభ్యులకు వివిధ బాధ్యతలను అప్పగించారు. మండల అధ్యక్షుడిగా పరకాలకు చెందిన మేకల అశోక్, ఉపాధ్యక్షుడిగా మదారానికి చెందిన వసుల శ్రీవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా వెల్లంపల్లికి చెందిన బరిగెల కృష్ణ ఎన్నికయ్యారు. అలాగే అధికార ప్రతినిధిగా పోచారానికి చెందిన కొయ్యడ శివ, కోశాధికారిగా నాగారానికి చెందిన బొచ్చు నాని, సంస్థాగత కార్యదర్శిగా వెంకటాపురానికి చెందిన చిలువేరు అన్వేష్ ఎంపికయ్యారు. ?ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. స్వేరోస్ సంస్థ ఆశయాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు పాటుపడాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు, కార్యకర్తలు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ మాజీ సర్పంచ్ పై డీపీఓకు ఫిర్యాదు.. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపాలని డిమాండ్

?(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గత ఐదేళ్ల గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ ప్రజాప్రతినిధులు హనుమకొండ జిల్లా పంచాయతీ అధికారికి (డీపీఓ) వినతిపత్రం అందజేశారు. పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ ఎలుకటి రవి, ఉప సర్పంచ్ జిల్లపెల్లి కుమారస్వామి మరియు వార్డు సభ్యులు కలసి ఈ ఫిర్యాదును అందజేశారు.



?గ్రామ మాజీ సర్పంచ్ సావూరే కమల గత ఐదేళ్ల గ్రామపంచాయతీ రికార్డులను, ఆదాయ వ్యయాల వివరాలను నూతన పాలకవర్గానికి అప్పగించకుండా దాచిపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణంలో తీవ్ర నాణ్యతా లోపాలు ఉన్నాయని, భవనం పెచ్చులు ఊడిపోతూ ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కమలాపురం రమేష్, వార్డు సభ్యులు ఎలుకటి రవి, కొమ్ముల రాణి, బోనాల రాంబాబు, ఎలుకటి ప్రియాంక, లాసాన్ని విలన్, కొమ్ముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### చౌటుపర్తిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జి దోమ పవన్ ఆధ్వర్యంలో అర్హులైన పట్టభద్రుల నుంచి ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించారు. ?ఈ సందర్భంగా దోమ పవన్ మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులందరూ ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ?పాల్గొన్న ప్రముఖులు ?ఈ కార్యక్రమంలో చౌటుపర్తి గ్రామ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కంకణాల వినయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని గోపాల్‌రెడ్డి, గుండెబోయిన రాజు, తలగంపల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పీఎస్ఆర్ యువ నేస్తం పేరిట ఉచిత ఆన్‌లైన్ శిక్షణ ప్రారంభం

### ఇప్పటివరకు లక్ష మందికి పైగా పేర్ల నమోదు– ఎంతమందికైనా శిక్షణ ఇస్తాం

### ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ ఆధ్వర్యంలో యువతకు అండగా పీఎస్ఆర్ యువ నేస్తం

### ఏడాది పాటు ఉచిత శిక్షణ.. అవసరమైతే గడువు పొడిగింపు

### గతంలో 2,300 మందికి శిక్షణ.. 462 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ యువ నేస్తం పేరిట ఆన్‌లైన్‌లో ఎన్ని లక్షల మందికైనా ఉచిత శిక్షణ అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిప్రకటించారు. . ప్రతిష్ఠాత్మక ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈరోజు నుంచి ఏడాది పాటు ఈ ఉచిత శిక్షణ ఉంటుందని అవసరమైతే ఈ శిక్షణా కాలాన్ని పొడిగిస్తామని తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా నిలవడమే లక్ష్యం

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గత 30 ఏళ్లుగా ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ ఎంతోమంది ప్రతిభావంతులను తీర్చిదిద్దిందని, ఐఏఎస్ వంటి ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించేందుకు కూడా అభ్యర్థులకు మార్గనిర్దేశం చేసిందని తెలిపారు. ఈ సంస్థలో కరీం, కృష్ణారెడ్డి, మేముల సైదులు వంటి అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఫ్యాకల్టీ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉండటం అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

**గత అనుభవమే 'యువ నేస్తం'కు స్ఫూర్తి**

2013లో రాజకీయాల్లోకి ప్రవేశించి, 2014లో ఎంపీగా ఎన్నికైన అనంతరం 2016లో ఖమ్మం ప్రాంతంలో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మంత్రిగారు గుర్తుచేశారు. అప్పట్లో సుమారు 2,300 మంది నిరుద్యోగులకు ఆఫ్‌లైన్‌లో శిక్షణ అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. ఆ శిక్షణ పొందిన వారిలో 462 మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసిన సందర్భాలు తనను ఎంతగానో కదిలించాయని, వారి ఆనందాన్ని చూసి తన కళ్లలో నీళ్లు తిరిగాయని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. ఆ అనుభవమే మరింతమంది నిరుద్యోగ యువతకు శిక్షణ అందించాలనే సంకల్పానికి ప్రేరణగా నిలిచిందన్నారు. గతంలో ఒక ప్రాంతానికి పరిమితమైన శిక్షణను ఇప్పుడు ఆన్‌లైన్ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.





**ఇంటి వద్ద నుంచే నాణ్యమైన శిక్షణ**

ప్రస్తుత ఆన్‌లైన్ శిక్షణ విధానం వల్ల అభ్యర్థులు హైదరాబాద్ కు రాకుండానే తమ ఇళ్ల వద్ద నుంచే శిక్షణ పొందవచ్చని మంత్రి తెలిపారు. దూర ప్రాంతాల్లో నివసించే యువతకు ప్రయాణ ఖర్చులు, వసతి తదితర ఇబ్బందులు లేకుండా ఈ విధానం ఉపయోగపడుతుందని చెప్పారు. నాణ్యమైన శిక్షణ అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఒక్కో అభ్యర్థికి ఇలాంటి శిక్షణ అందించేందుకు సాధారణంగా కనీసం రూ.లక్ష వరకు ఖర్చవుతుందని, పుస్తకాలు, ఇతర శిక్షణా సామగ్రి కోసమే సుమారు రూ.14 వేల నుంచి రూ.30 వేల వరకు వ్యయం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఖర్చులన్నింటినీ ట్రస్ట్ భరిస్తుందని, అభ్యర్థులకు శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు.

**లక్ష మందికి పైగా నమోదు.. ఎంతమందికైనా శిక్షణ**

'పీఎస్ఆర్ యువ నేస్తం' కార్యక్రమంపై తొలుత కొందరు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, ఉచిత శిక్షణ నిజంగానే అందిస్తున్నట్లు తెలుసుకున్న తర్వాత పెద్ద సంఖ్యలో యువత పేర్లు నమోదు చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. ప్రకటన విడుదల చేసిన పది రోజుల్లోనే లక్ష మందికి పైగా అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవడం ఈ కార్యక్రమంపై యువత చూపుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి కటాఫ్ తేదీ విధించలేదని, లక్ష మందితోనే పరిమితం కాకుండా ఎంతమంది అభ్యర్థులు ముందుకొచ్చినా శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది వరకు ఏడాది పాటు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, అవసరమైతే శిక్షణా కాలాన్ని మరింత పొడిగిస్తామని తెలిపారు. తెలంగాణలోని నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

**త్వరలో మరో 15 వేల ఉద్యోగాల భర్తీ**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని మంత్రి గారు తెలిపారు. ఇప్పటికే రెండేళ్లలో 72 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో సుమారు మరో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్లు వెలువడనున్నాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్న మంత్రి.. ఆ దిశగా 'పీఎస్ఆర్ యువ నేస్తం' కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితులు, శిక్షణ ఖర్చులు, దూరప్రాంతాల సమస్యలు యువత లక్ష్యసాధనకు అడ్డంకులు కాకూడదనే ఉద్దేశంతోనే ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న ప్రతి నిరుద్యోగ యువతీ యువకుడికి ఈ కార్యక్రమం ఒక అవకాశంగా నిలవాలని, యువత తమ ప్రతిభను నిరూపించుకొని ఉద్యోగాలు సాధించేలా ఈ వేదిక తోడ్పడాలని మంత్రి ఆకాంక్షించారు.

**దీపావళి లోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈరోజు కలిసిన సందర్భంలో పాత్రికేయుల ఇళ్ల స్థలాల అంశం చర్చకు వచ్చిందని మంత్రి పొంగులేటి తెలిపారు. రానున్న దీపావళి లోగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారించేందుకు ముఖ్యమంత్రి సమ్మతించారని తెలిపారు. దీనివలన దీర్ఘకాలిక సమస్య తీరుతుందన్నారు. దీనిపై పాత్రికేయుల స్పందిస్తూ మంత్రిగారి పుట్టినరోజున తమకు శుభవార్త వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

## గ్రాడ్యుయేట్ ఓటరు నమోదును విజయవంతం చేయాలి: రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు

### – బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు శ్రేణులు కష్టపడాలి

(జనగామ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)




వరంగల్ – నల్గొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి నాగూర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు ప్రతి ఒక్కరూ కట్టుబడి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, విద్యార్థులు, మేధావులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బొచ్చు నర్సమ్మ మృతికి పలువురి నివాళులు.. సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులు

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన బొచ్చు నర్సమ్మ మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. స్వేరోస్ నాయకుడు, బీఆర్ఎస్ నాయకుడు, మదర్ థెరిసా సేవా సంస్థ వ్యవస్థాపకుడు బొచ్చు చిన్నికృష్ణ తల్లి నర్సమ్మ సోమవారం మధ్యాహ్నం అకాల మరణం చెందారు. ?ఈ నేపథ్యంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను, స్థానిక కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబురావుతో పాటు పలువురు నాయకులు నర్సమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ?పాల్గొన్న ప్రముఖులు ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు బాబు, బొచ్చు భాస్కర్, బొచ్చు జెమిని రమేష్, బొచ్చు అనిల్, బొచ్చు కరుణాకర్, బొచ్చు వెంకటేష్, బొచ్చు వినయ్, ఒంటెరు గోపి, బొచ్చు రవికుమార్, బొచ్చు సాగర్, మంద ఆనంద్ కుమార్, చెల్పూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి

?(హైదరాబాద్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 28, 2026)

?తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



?ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత సేవ చేసేలా భగవంతుడు బలాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది.

# తెలంగాణలో జనసేనను ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలి

## ఎమ్మెల్సీ ఎన్నికలతో పార్టీ బలోపేతానికి పునాది వేయాలి: గడల శ్రీనివాసరావు



**నల్లగొండ,అక్టోబర్ 28 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తరించి, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని నల్లగొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ జనసేన అభ్యర్థి గడల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నల్లగొండలోని చెన్నై షాపింగ్ మాల్ పక్కన ఉన్న గ్రాండ్ హోటల్‌లో ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ బలోపేతానికి పునాదిగా మలుచుకోవాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఇప్పటికే పరిచయమైన పట్టభద్రులతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని, ఎన్నికలకే పరిమితం కాకుండా వారి సమస్యలపై స్పందిస్తూ పార్టీ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని గడల శ్రీనివాసరావు అన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌కు అధ్యక్షులు, ఏజెంట్లను నియమించి, సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కొత్త నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తూ జనసేన విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు, జనసైనికులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీ రాజకీయ గుర్తింపును విస్తరించడంతోపాటు, భవిష్యత్తు ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధం కావాలని అన్నారు. ఐక్యతతో ముందుకు సాగాలి: పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత, సమన్వయం కీలకమని గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు సమిష్టిగా పనిచేస్తూ పట్టభద్రుల మద్దతును కూడగట్టాలని సూచించారు. కార్యకర్తల సమన్వయంతో జిల్లాలో పార్టీ కార్యకలాపాలను విస్తరించాలని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ బాధ్యులు సాంబశివుడు, శివ కార్తీక్, రామకృష్ణ, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు పటేల్ సంఘానికి కొత్త కమిటీ

## వెబ్‌సైట్ ప్రారంభం.. డిజిటల్ సభ్యత్వ నమోదుకు శ్రీకారం

## మున్నూరుకాపులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి: సంఘం నాయకుల డిమాండ్



**నల్లగొండ, అక్టోబర్ 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

మున్నూరుకాపు పటేల్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు సభ్యుల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసేందుకు నల్లగొండ జిల్లా సంఘం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సంఘం వెబ్‌సైట్‌ను ప్రారంభించడంతోపాటు జిల్లా నూతన కమిటీని ప్రకటించి, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివికె సమీపంలోని జేఎస్ఆర్ గ్రాండ్ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంఘం కార్యకలాపాలను విస్తృతం చేయడం, కులబాంధవులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం, సభ్యుల వివరాలను సాంకేతిక పరిజ్ఞానంతో భద్రపరచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కులబాంధవులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో వివిధ ప్రభుత్వాల హయాంలో మున్నూరుకాపు నాయకులకు మంత్రివర్గంలో అవకాశం లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం మంత్రివర్గంతోపాటు వివిధ కార్పొరేషన్ పదవుల్లోనూ తగిన ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమన్నారు. మున్నూరుకాపులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా సంఘం కన్వీనర్‌గా సంకూరి వెంకట నారాయణ, సహ కన్వీనర్లుగా రాళ్లపల్లి ప్రసన్న కుమార్, వాసంసెట్టి సైదులు, గాజుల శ్రీనివాసు, కుప్పగిరి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సంకరి అనంతరాములు, తోట నాగేశ్వరరావు, దోసకాయల లింగయ్య నాయుడు, సలాది గిరి, గుండాల అమరయ్య, అంబటి సైదయ్య, కుప్పగిరి వీరాంజనేయులు, సంకూరి రవికుమార్, నాగయ్య, ఆవుల విజయ్, కోటేశ్వరీరావు, మొగిలి రవి, కటికం గోపి, మావిల్ల కార్తిక్, పసుపులేటి శ్రీమ, పూర్ణచంద్రరావు, పవన్, ఆవుల శేఖర్, ఈద నాగరాజు, శంకర్, గోరనే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో మానవ హక్కుల ఫిర్యాదులు ఐదుకే పరిమితం!

## అధికారుల పనితీరుపై కమిషన్ చైర్‌పర్సన్ ప్రశంసలు

## గతేడాది 45--50 ఫిర్యాదులు.. ఈ ఏడాది ఇప్పటివరకు ఐదు కేసులే నమోదు

## రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకుపైగా పెండింగ్ కేసుల పరిష్కారం





**నల్లగొండ, అక్టోబరు 28 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్గొండ జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు గణనీయంగా తగ్గుముఖం పట్టడం పట్ల రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గతేడాది జిల్లాలో 45 నుంచి 50 వరకు ఫిర్యాదులు రాగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం ఐదు కేసులు మాత్రమే కమిషన్ దృష్టికి రావడం అధికారుల పనితీరుకు నిదర్శనమని ప్రశంసించారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందిస్తూ, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.బుధవారం నల్గొండ జిల్లా పర్యటనకు వచ్చిన కమిషన్ చైర్‌పర్సన్ స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అత్యవసర చికిత్స విభాగం, అత్యవసర చికిత్సా గది, యు.డి.ఐ.డి. కేంద్రం తదితర విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల చొరవ

ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది జిల్లాలో నమోదైన ఫిర్యాదుల్లో ఒక్కటి మినహా మిగిలిన అన్నింటిపై జిల్లా యంత్రాంగం స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ ఏడాది అందిన ఐదు ఫిర్యాదులపైనా అధికారులు వెంటనే స్పందించి, అవసరమైన రికార్డులను కమిషన్‌కు సమర్పించారని వెల్లడించారు. బాధితుల సమస్యలపై సకాలంలో స్పందించడం, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం ద్వారా మానవ హక్కుల పరిరక్షణ మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకుపైగా కేసుల పరిష్కారం

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ వద్ద గతంలో సుమారు 17 వేల కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 15 వేలకుపైగా పరిష్కరించినట్లు జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు 40 నుంచి 50 వరకు ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. విద్య, వైద్యం, భూ సమస్యలు, వృద్ధుల హక్కులు, పోలీసు, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులను కమిషన్‌కు పిలిపించి, సమస్యలను సమీక్షిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి రోజూ సుమారు 1,200 మంది ఔట్‌పేషెంట్లు వైద్య సేవల కోసం వస్తున్నారని, ఆసుపత్రిలో 700 మంది రోగులకు చికిత్స అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. ప్రతి నెలా సుమారు 800 ప్రసవాలు జరుగుతుండగా, వాటిలో 60 శాతం సాధారణ ప్రసవాలు, 40 శాతం శస్త్రచికిత్స ద్వారా జరుగుతున్నాయని వివరించారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని వైద్యులకు సూచించారు. వైద్యపరంగా అత్యవసరమైన సందర్భాల్లోనే శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేయాలని, ఈ అంశంపై గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యులు, అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని, ఈ రెండు రంగాల్లో ప్రజలకు సేవలందించడం సమాజానికి చేసే గొప్ప సేవ అని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఉప పర్యవేక్షకుడు డాక్టర్ నాగేశ్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా నవంబర్ 6 ముందే దరఖాస్తు చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా అన్వేషనేత్రం అక్టోబర్ 28:-**

పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటరు నమోదు పెంచేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పట్టభద్రుల ఓటరు నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోగా ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం మూడేళ్ల క్రితం డిగ్రీ ఉత్తీర్ణులైన స్థానిక పట్టభద్రులు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# నిరాడంబరంగా మంత్రి పొంగులేటి పుట్టినరోజు

### ఎల్‌నినో నేపథ్యంలో ఆడంబరాలకు దూరం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి గారు, మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు బుధవారం తన పుట్టినరోజు వేడుకలను అత్యంత నిరాడంబరంగా జరుపుకున్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉదయం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మంత్రిగారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి గారు శుభాకాంక్షలు తెలిపారు.శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి కూడా పాల్గొని మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. . తన పుట్టినరోజు సందర్భంగా ఎక్కడా ఎలాంటి ఆర్భాటాలు, వేడుకలు నిర్వహించవద్దని, అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని ఇప్పటికే మంత్రి గారు ముందస్తుగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంయమనం పాటించాలని, తన పుట్టినరోజును నిరాడంబరంగా గడపాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి స్పష్టం చేయడమే గాక ఆచరణలో చూపించారు.





# ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమీక్ష.



హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేష్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి.

సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు..

ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలి.నీటి నాణ్యతపై రాజీ పడొద్దు.ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి.ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలి.ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలి.ఔటర్ రింగ్ రోడ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలి.సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్ వినియోగించాలి.రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్‌ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలి.ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వంద శాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందే. దీన్ని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలి.

ట్రీటెడ్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి.దీనిపై విస్తృత ప్రచారం జరగాలి.ట్రీటెడ్ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి.ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే నిబంధన విధించాలి.ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలి.ప్రైవేట్ ఎస్‌టీపీలను ప్రోత్సహించాలి.డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్ అందించాలి.నవంబర్ 1 నుంచి డిసెంబర్ ఆదేశాలు అమలయ్యేలా చూడాలి.భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలి.ఎట్టి పరిస్థితుల్లో మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి.మంచి నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ జరగాలి.అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# మరో సిరీస్ నుంచి హార్దిక్ పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ- ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత-ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.





# ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# అతనికి నేను ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434